క్లుప్తంగా

రేపటి నుంచి మున్సిపాలిటీలో 'ఆర్ఆర్ఆర్'

మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ



తుర్కయంజాల్: మున్సిపాలిటీ పరిధిలో శనివారం నుంచి మేరీ లైఫ్–మేరీ స్వచ్ఛ్ హెహర్ కార్యక్రమంలో భాగంగా ఆర్ఆర్ఆర్ విధానం చేపడుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. చెత్త తగ్గించడం(రెడ్యూస్), పునర్వినియోగం(రీయూస్), రీసైకిల్ విధానాన్ని ఈ నెల 20 నుంచి జూన్ 5వరకు అమలు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇళ్లలో నిరుపయోగంగా ఉన్న దుస్తులు, బూట్లు, చెప్పులు, పుస్తాలు, పిల్లల బొమ్మలు, ప్లాస్టిక్ వస్తువులు, పాత సైకిళ్లు, ఇనుప కుర్చీలు, ఎలక్ట్రానిక్ పరికరాలు తదితర వస్తువులు సెంటర్‌కు అందజేస్తే వీటిని అవసరం ఉన్నవారికి అందించడం లేదా రీసైక్లింగ్ చేస్తామని వివరించారు. ఆయా వార్డుల్లో ఏరఆపటు చేసిన ఆర్ఆర్ఆర్ సెంటర్లలో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇవ్వాలని కోరారు.

కళలను ఆదరిద్దాం

ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి

తలకొండపల్లి: కనుమరుగవుతున్న కళలను ఆదరించాలని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. అంతరించిపోతున్న కళలు కాపాడుకునేందుకు ఫౌండేషన్ నుంచి కళాకారులను ఆదుకుంటామన్నారు. మండల పరిధిలోని చౌదర్‌పల్లిలో బుధవారం రాత్రి పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర స్టేజి నాటకాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో స్టేజి నాటకాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం ఫౌండేషన్ సభ్యులు కళాకారులకు రూ.10వేల నగదు పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రాఘవేందర్‌యాదవ్, మహేశ్, శ్రీనివాస్‌రెడ్డి, నరేశ్, భరత్, మల్లేశ్, గోపాల్, వేమారెడ్డి, సాయిరెడ్డి, నరేందర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

యువ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

బీఆర్ఎస్‌వీ నియోజకవర్గ అధ్యక్షుడు జగదీశ్

యాచారం: ఈ నెల 20న ఇబ్రహీంపట్నంలో నిర్వహించే బీఆర్ఎస్ యువ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు నిట్టు జగదీశ్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని సాయి శరణం ఫంక్షన్ హాల్‌లో విద్యార్థి విభాగం నేతల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీశ్ మాట్లాడుతూ.. మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీల నుంచి విద్యార్థులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

మత్స్య సమాఖ్య ఫెడరేషన్ చైర్మన్‌కు సన్మానం



రవీందర్ ముదిరాజ్‌ను సన్మానిస్తున్న శ్రీకాంత్

యాచారం: రాష్ట్ర మత్స్య సమాఖ్య ఫెడరేషన్ చైర్మన్‌గా నియమితులైన మండలి డిప్యూటీ వైస్ చైర్మన్ పిట్టల రవీందర్ ముదిరాజ్‌ను గురువారం ఆయన నివాసంలో యాచారం మండల ముదిరాజ్ సంఘం శ్రేణులు కలిశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నీలం శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆయనకు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు.

పేదల ఇంటి నిర్మాణానికి చేయూత

తలకొండపల్లి: పేదల ఇంటి నిర్మాణాలకు ఉప్పల ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ సభ్యుడు ఉప్పల వెంకటేశ్ చేయూతనందిస్తున్నాడు. మండల పరిధిలోని చంద్రధనకు చెందిన వడ్ల కృష్ణయ్య నూతన ఇంటి నిర్మాణం చేపట్టాడు. డబ్బులు లేక మధ్యలోనే నిలిపివేశాడు. ఉప సర్పంచ్ సుధాకర్ సహకారంతో కృష్ణయ్య జెడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్‌ను ఆర్థికసాయం చేయాలని కోరారు. ఇందుకు స్పందించిన ఆయన ఇంటి నిర్మాణానికి సిమెంట్, స్టీల్, ఇసుక, కాంక్రీట్, తదితర సామగ్రి గురువారం అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుధాకర్, రాజేందర్‌రెడ్డి, బచ్చయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు నేతల పరామర్శ

రూ.10వేల ఆర్థికసాయం

కడ్తాల్: మండల పరిధిలోని మైసిగండి మాజీ సర్పంచ్ మాధారం శేఖర్‌గౌడ్ తండ్రి కృష్ణయ్యగౌడ్ అనారోగ్యంతో గురువారం తెల్లవారుజామున మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్, సర్పంచ్ తులసీరాంనాయక్, వార్డు సభ్యుడు రాందాస్‌నాయక్, మార్కెట్ డైరెక్టర్ లాయక్‌అలీ, దుద్యానాయక్, రెడ్యానాయక్ తదితరులు శేఖర్‌గౌడ్‌ను పరామర్శించారు. మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళి అర్పించారు. సర్పంచ్ తులసీరాంనాయక్ రూ.5 వేలు, రాందాస్‌నాయక్ రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు.

పల్లె దవాఖానాలతో ఆరోగ్య భద్రత

కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



తలకొండపల్లి: వెల్జాల్‌లో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

తలకొండపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న పల్లె దవాఖానాలతో ప్రజలకు ఆరోగ్య భద్రత లభిస్తోందని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. సీఎం కేసీఆర్ పేదల ఆరోగ్యానికి అధికప్రాధాన్యతనిస్తూ నిధులు కేటాయిస్తున్నారన్నారు. గురువారం మండల పరిధిలోని వెల్జాల్‌లో సర్పంచ్ సంగీత ఆధ్వర్యంలో, జడ్చర్ల అమోఘ్ ఆస్పత్రి వైద్యుల సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలు వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో 659 మందికి పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ఇటీవల అంతారం గ్రామంలో మృతిచెందిన యాదయ్య కుటుంబ సభ్యులకు మంజూరైన బీఆర్ఎస్ ప్రమాదబీమా చెక్కు రూ.2లక్షలు విలువైన చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్‌యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ రాములు, చంద్రయ్య, బోస్ వెంకటయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శంకర్, వైద్యులు వరప్రసాద్, అరుణ్‌కుమార్, కీర్తి, సుమంత్ కుమార్, ఎంపీటీసీ సభ్యుడు సుధాకర్‌రెడ్డి, జయమ్మ, వెంకటయ్య, చంద్రయ్య, ధరణి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయండి

సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం స్వర్ణయుగంగా మారిందని.. గతపాలకులు సాధించలేని అభివృద్ధిని తొమ్మిదేళ్ల కాలంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపారని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వెల్జాల్‌లో వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. విద్య, వైద్యం ఐటీ రంగాలపై దృష్టి సారించి అద్భుత ఫలితాలు సాధించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా కృషి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కంటే రాష్ట్ర ఉద్యోగుల వేతనాలు అధికంగా ఉన్నాయన్నారు. వ్యవసాయరంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కార్యక్రమంలో ఏఓ రాజు, ఏఈ విద్యాసాగర్, కటారియా, తహసీల్దార్ కృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలు, తండాల అభివృద్ధికి కృషి

కడ్తాల్: నియోజకవర్గంలోని గ్రామాలు, తండాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని చల్లంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన రూ.5లక్షల జీపీ నిధులతో నిర్మించ తలపెట్టిన యాజీడీ నిర్మాణ పనులకు సర్పంచ్ కృష్ణయ్యయాదవ్, జెడ్పీటీసీ సభ్యుడు దశరథ్‌నాయక్‌తో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చల్లంపల్లి గ్రామానికి వనపర్తి డివిజన్ క్రింద నూతనంగా పోస్టాఫీస్ మంజూరు చేశామని వివరించారు. చల్లంపల్లి పోస్టాఫీస్ ఏర్పాటుతో పెద్దావేములోనిబావి, చిన్నవేములోని బావి, రేకులకుంట, బాలాజీనగర్, టాక్‌రాజుగూడ, వంపుగూడ తదితర గ్రామాలకు చెందిన వృద్ధులకు ఆసరా ఫించన్లతో పాటు, వివిధ రకాల పోస్టాఫీస్ సేవలను వినియోగించుకునేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహరెడ్డి,, సులోచన, రైతుబంధు మండల అధ్యక్షుడు వీరయ్య, ఎంపీటీసీ సభ్యులు లచ్చిరామ్‌నాయక్, మంజుల, ఉప సర్పంచ్ జైపాల్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ లాయక్‌అలీ, నాయకులు బీచ్యానాయక్, దేవానాయక్, సాయిలు, శంకర్, రాజేందర్, పర్వతాలు యాదవ్, భిక్షపతి, రమేశ్ తదితరులు ఉన్నారు.

బోగస్ ఓట్లను తొలగిస్తాం

ఆర్డీఓ వెంకటాచారి



అఖిలపక్ష నాయకులతో సమావేశమైన ఆర్డీఓ

తుర్కయంజాల్: ఒకే ఇంటి నెంబర్‌తో ఆరు కంటె ఎక్కువ ఓట్లు నమోదై ఉన్నట్‌లెతై విచారణ చేపట్టి తొలగిస్తామని ఇబ్రహీంపట్నం ఆర్డీఓ వెంకటాచారి అన్నారు. గురువారం రాగన్నగూడలోని ఆర్డీఓ కార్యాలయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ, సీపీఐ, సీపీఎం తదితర పార్టీలకు చెందిన నాయకులతో ఓటరు జాబితాపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ.. కొందరికి రెండు చోట్ల ఓటు నమోదై ఉంటుందని, అలా ఉండటం సరికాదన్నారు. మీకు ఎక్కడ అవసరం అనుకుంటే అక్కడ ఒకే చోట ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలోని 310 బూత్‌లకు అన్ని రాజకీయ పార్టీలు బీఎల్ఏలను నియమించుకోవాలని, వారు బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ)లతో కలిసి బోగస్ ఓట్లను తొలగిస్తారన్నారు. ఇప్పటికే 70శాతం బోగస్ ఓట్ల తొలగింపు ప్రక్రియ పూర్తయిందని, మరో 30 శాతం ఏరివేస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. ఇలాంటి సమావేశాలను తహసీల్దార్ స్థాయిలోనూ నిర్వహించి ప్రజలకు మరింత అవగామన కల్పించాలని సూచించారు.

ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

ఏఓ రాజు



ఆగ్రో కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఏఓ రాజు

తలకొండపల్లి: ప్రభుత్వం సూచించిన ఎమ్మార్పీ ధరలకే ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులను విక్రయించాలని మండల వ్యవసాయాధికారి రాజు అన్నారు. గురువారం మండల పరిధిలోని వెల్జాల్‌లో ఆగ్రో రైతుసేవా కేంద్రాన్ని ఏఓ రాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధరల పట్టిక, స్టాక్, నిల్వ, తదితర రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. ప్రతీ రైతుకు ఖచ్చితంగా రసీదులు ఇవ్వాలని చెప్పారు. పంటకాలం మొత్తం వరకు రసీదులను భద్రపరచాలని రైతులకు సూచించారు. ఎమ్మార్పీ ధరల కంటే విక్రయించినట్లు రుజువైతే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు మల్లేశ్, వెంకటయ్య, శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఎండలోనే ఉపాధి పనులు

- నీడ లేదు, నీళ్లు లేవు
- ఆగ్రహం వ్యక్తం చేసిన సీపీఎం నాయకులు



ఉపాధి కూలీల సమస్యలు తెలుసుకుంటున్న సీపీఎం

యాచారం: ఎండలోనే ఉపాధి పనులు చేయించడం దారుణమని, వడదెబ్బతో కూలీలు మృత్యువాత పడితే బాధ్యులెవరని సీపీఎం నాయకులు తావునాయక్, చందునాయక్ ప్రశ్నించారు. మండల పరిధిలోని మంతన్‌గౌరెల్లిలో గురువారం సీపీఎం నాయకులు ఉపాధి కూలీల వద్దకు వెళ్లి సమస్యలను తెలుసుకున్నారు. ఉపాధి పనులు చేసే చోట నీడ లేదని, తాగేందుకు నీళ్లు లేవని, అత్యవసర సమయాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు గాని, ఇతర మందులు గాని అందుబాటులో ఉండడం లేదని కూలీలు ఫిర్యాదులు చేశారు. కొత్త నింబంధనలతో కూలీ గిట్టుబాటు కావడం లేదని.. చేసిన పనులకు పక్షం రోజులు దాటినా డబ్బులు అందడం లేదని కూలీలు వాపోయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధి పనులు చేసే చోట అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నిత్యం కూలీ రూ.500 పడేలా నింబంధనలు తీసుకురావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

డీసీసీ అధ్యక్షుడికి శుభాకాంక్షల వెల్లువ



ఇబ్రహీంపట్నం రూరల్: చల్లా నర్సింహారెడ్డిని సన్మానిస్తున్న అరుణ్‌కుమార్



కడ్తాల్: చల్లాను సన్మానిస్తున్న పార్టీ నేతలు

ఇబ్రహీంపట్నం రూరల్: రెండో సారి డీసీసీ అధ్యక్షులుగా నియమితులైన చల్లా నర్సింహారెడ్డికి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. మండల పరిధి/ లోని ఉప్పరిగూడ గ్రామానికి చెందిన బోసుపల్లి అరుణ్‌కుమార్‌తో పాటు పార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

కడ్తాల్: డీసీసీ అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన చల్లా నర్సింహారెడ్డికి కడ్తాల్, తలకొండపల్లి, ఆమనగల్లు మండలాలకు చెందిన కాంగ్రెస్ నేతలు గురువారం శుభాకాంక్షలు తెలిపారు. నగరంలోని చల్లా నివాసంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు మిట్టపల్లి అంజయ్య తదితరులు ఉన్నారు.

అంధత్వ నివారణకే 'కంటి వెలుగు'

మున్సిపల్ చైర్‌పర్సన్ స్రవంతి



కంటివెలుగు శిబిరం ప్రారంభోత్సవంలో స్రవంతి

ఇబ్రహీంపట్నం: అంధత్వ నివారణకే ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిందని మున్సిపల్ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతి అన్నారు. శేరిగూడలో గురువారం ఆమె కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేదలు కంటి వెలుగు శిబిరాలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యూసుఫ్, కౌన్సిలర్లు అల్వాల జ్యోతివెంకట్‌రెడ్డి, ఈర్లపల్లి సునీతవెంకట్‌రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యల్లో నైబర్‌వుడ్ సెంటర్



నైబర్ వుడ్ సెంటర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న నిత్యారెడ్డి

తక్షణమే నిధులు విడుదల చేయాలి

- జెడ్పీటీసీ సభ్యురాలు నిత్యారెడ్డి

మంచాల: మండల కేంద్రంలోని నైబర్‌వుడ్ సెంటర్‌కు సరిపడా నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని మంచాల జెడ్పీటీసీ సభ్యురాలు మర్రి నిత్యారెడ్డి కోరారు. గురువారం ఆమె సెంటర్‌కు రూ.45 వేల విలువ చేసే టీవీ అందజేశారు. ఈ సందర్భంగా నిత్యారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం దీర్ఘకాలిక, శారీరక, మానసిక మేధోపరమైన ఇబ్బందులతో భాధపడుతున్న చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన నైబర్ వుడ్ సెంటర్లు సమస్యల నిలయంగా మారాయన్నారు. మూడేళ్లుగా ఫిజియోథెరపిస్టు లేక పిల్లలు, వారి తల్లిదండ్రులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి వెంటనే ఫిజియోథెరపిస్టును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సదరం సర్టిఫికెట్ ఉన్నప్పటికీ 30మంది విద్యార్థులకు పింఛను అందడం లేదన్నారు. వారికి తక్షణమే షరతులు లేకుండా పింఛన్ మంజూరు చేయాలన్నారు. ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ సెర్ప్ జిల్లా అధికారి జంగారెడ్డి, సర్పంచ్ అనిరెడ్డి జగన్‌రెడ్డి, ఏపీఎం శోభ, పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్, గ్రామ కోఆప్షన్ సభ్యుడు అశ్వల బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడిగా కిషన్



నియామకపత్రం అందుకుంటున్న కిషన్

కందుకూరు: మండల పరిధిలోని ముచ్చర్లకు చెందిన మొగిళ్ల కిషన్ బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దుద్దాల లక్ష్మీనారాయణ గురువారం ఆయనకు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో పార్టీ పదవి అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్‌ముదిరాజ్, ఎంపీటీసీ సభ్యుడు బక్క మల్లేశ్, ఓబీసీ మోర్చా జిల్లా గొర్లకాపర్ల కన్వీనర్ సిద్దాల శ్రీనివాస్, నాయకులు రవీందర్, శ్రీకాంత్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి కృషి

కాంగ్రెస్ ఎల్‌బీనగర్ ఇన్‌చార్జి రాంరెడ్డి



సమావేశంలో పాల్గొన్న మల్‌రెడ్డి రాంరెడ్డి

హయత్‌నగర్: కులమతాలకతీతంగా అభివృద్ధి కాంక్షించే పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని ఎల్‌బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మల్‌రెడ్డి రాంరెడ్డి అన్నారు. హయత్‌నగర్ మండల క్రిష్టియన్ అసోసియేషన్ సమావేశం గురువారం హయత్‌నగర్ బాప్టిస్ట్ చర్చిలో అసోసియేషన్ అధ్యక్షులు రంగారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. రాంరెడ్డి మాట్లాడుతూ క్రైస్తవుల సమస్యలను ఎంపీ రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షులు రంగారావు మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికలలో క్రైస్తవుల మద్దతు కాంగ్రెస్ పార్టీకే ఉంటుందన్నారు. పాస్టర్లు జాన్, విజయ్ చందర్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

మంచాల: సీఎంఆర్ఎఫ్ పేదలకు అండగా మారిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చీరాల రమేశ్ అన్నారు. మండల పరిధిలోని పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం ఆయన బాధిత కుటంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు శ్రీనివాస్‌రెడ్డి, సుకన్య, యువజన విభాగం మండల అధ్యక్షుడు భద్రీనాథ్ గుప్తా, నాయకులు జంగారెడ్డి, వెంకటేశ్‌గౌడ్, దిలీప్‌రెడ్డి, రాజేశ్, కృష్ణ, యాదయ్య, ప్రకాశ్‌రెడ్డి, యాదగిరి, విజయ్, నాగేశ్ పాల్గొన్నారు.

'ప్రైవేటు' అడ్మిషన్ల జోరు

- గుర్తింపు లేకుండానే పాఠశాలల నిర్వహణ
- ఒక్క పాఠశాల పేరుతో మూడు, నాలుగు పాఠశాలు
- అనుమతి లేని పాఠశాలలపై కఠిన చర్యలు : ఎంఈఓ కృష్ణ

దిల్‌సుఖ్‌నగర్: వేసవి సెలవులు ప్రారంభం కావడంతో కొత్త విద్యాసంవత్సరానికి ప్రైవేటు పాఠశాలల్లో అడ్మిషన్లు జోరందుకున్నాయి. మలక్‌పేట్‌జోన్ పరిధిలో విద్యాసంవత్సరం ప్రారంభమవుతున్నా అనుమతి లేని ప్రైవేటు పాఠశాలలపై విద్యాశాఖా అధికారులు దృష్టి సారించలేదు.

- ◆ వివిధ మాధ్యమాల ద్వార రకరకాల ఆకర్షణీయమైన ప్రకటనలతో ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులు తల్లితండ్రులను ఆకర్షించే ప్రయత్నం ముమ్మరం చేస్తున్నాయి. ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజులపై ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి జీఓను విడుదల చేయకపోవడంతో ఏ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలి, అనే అయోమయంలో తల్లితండ్రులు ఉన్నారు.
- ◆ మలక్‌పేట్‌జోన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లోని ప్రైవేటు కార్పొరేటర్ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేవు. కానీ కార్పొరేట్ పాఠశాల పేరుతో రూ.75 వేల నుంచి 2 లక్షల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారు.
- ◆ సరూర్‌నగర్, బాలాపూర్, సైదాబాద్ మండలాల్లో ప్రభుత్వ గుర్తింపు లేని ప్రైవేటు పాఠశాలలు సుమారు 60కి పైగానే ఉన్నాయని అధికారులు చెబుతున్నా వారి దృష్టికి రాని పాఠశాలలు మరెన్నో ఉన్నాయి. గుర్తింపు లేని పాఠశాలల్లో అడ్మిషన్లు ప్రారంభించి విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుండగా వాటిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ విద్యా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు.

అనుమతి లేని పాఠశాలలపై చర్యలేవి..?

- ◆ నియోజకవర్గాలలో ప్రతి సంవత్సరం కోకొల్లలుగా పుట్టుకొస్తున్న ప్రైవేటు పాఠశాలలు ఎలాంటి గుర్తింపు లేకుండా దర్జాగా నడిపిస్తున్న వాటిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. కేవలం ప్రకటనలకే పరిమితమైన విద్యాధికారులు గుర్తింపులేని పాఠశాలలకు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. కొన్ని పాఠశాలలు గుర్తింపు కోసం దరఖాస్తు చేశామని రసీదు చూపిస్తూ అడ్మిషన్లు ప్రారంభించాయి.
- ◆ దిల్‌సుఖ్‌నగర్, ఆర్‌కేపురం, సరూర్‌నగర్, మలక్‌పేట్ తదితర కార్పొరేటర్ స్కూళ్లకు ఒక్కపాఠశాలకు అనుమతి తీసుకొని మూడు, నాలుగు పాఠశాలలు నడుపుతున్న కార్పొరేట్ పాఠశాలలు ఉన్నాయి. ఇలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాల్సిన జిల్లా విద్యాధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం పట్ల ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

ఎంపీటీసీ మాజీ సభ్యుడికి నేతల నివాళి

ఇబ్రహీంపట్నం: ఎంపీటీసీ మాజీ సభ్యుడు నిరంజన్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ నేతలు ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మహేశ్‌గౌడ్, జగదీశ్వర్, కేపీ రమేశ్‌రాజు, బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ గణేశ్, శ్రీనివాస్‌రెడ్డి, యాదయ్యగౌడ్, దేవేందర్‌గౌడ్, సత్యనారాయణ, శేఖర్‌గౌడ్, శ్రీకాంత్, విష్ణుచారి, బంటి యూత్ ఫోర్స్ సభ్యులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించాలి

డీఎల్‌పీఓ సంధ్యారాణి

మంచాల: గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించాలని డీఎల్‌పీఓ సంధ్యారణి అన్నారు. గురువారం ఆమె మండల పరిధిలోని మంచాల, నోముల గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ నెల 15న ప్రారంభమైన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు 23వరకు నిర్వహించాలని సూచించారు. మంచాల, నోముల గ్రామాల్లో రోడ్లు, డంపింగ్‌యార్డు, నర్సరీల నిర్వహణ బాగుందని కితాబిచ్చారు. ఆమె వెంట జిల్లా డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్ తదితరులున్నారు.